TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 26 శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు

# ముహూర్తం ఫిక్స్

హైదరాబాద్ : సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అంది స్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్దమవుతున్నారు. మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తు న్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగు తున్నట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృ త్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యాం౦టీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.

### తెలంగాణ నేతలు బాగా పనిచేస్తున్నారు..

## రాహుల్, ఖర్గే కితాబు..



ఢిల్లీ, ఫిబ్రవరి 19 : కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పనితీరుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సం తృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును అడిగి ఏఐసీసీ నేతలు తెలు సుకున్నారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని రాహు ల్‌గాంధీ సూచించారు. వరి ధాన్యం సాగు, కొనుగోలుకు సంబంధించిన విషయాలపై రాహుల్, ఖర్గే ప్రత్యేకంగా ఆరా తీశారు. తెలంగాణలో ఆయిల్ ఫాం పంటను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంప్రమైజ్ కావొద్దని ఏఐసీసీ నేతలు సూచించారు. పార్టీని బలోపేతం చేయాలని రాహుల్ దిశానిర్దేశం చేశారు.తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు చాలా బాగున్నాయని ఏఐసీసీ నేతలు ప్రశంసించారు. గ్రేటర్ ఎన్నికలు ముందు జరపాలా..? లేదా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందు జరపాలా? అనే అంశం క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి నేతలు వచ్చారు. శాఖల వారీగా మంత్రుల నిర్ణయాలని రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది కాబట్టి గెలవొచ్చని, కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో గెలవాలంటే క్షేత్రస్థాయిలో బలంగా ఉండాలని ఖర్గే మార్గనిర్దేశం చేశారు. నేతలు సమష్టిగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని మంత్రులంతా నిరూపించారని రాహుల్‌గాంధీ కితాబిచ్చారు.

### ఇచ్చిన హామీల మేరకు ఈసారైనా

## బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి

: సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆ ర్‌ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బడ్జెట్ ఒటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలం గాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు.ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరే షన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు



చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టు కోవా లన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటా యించకుంటే ప్రజల తరపున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసు కొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు.2026-2027 సంవత్సరానికి త్వరలోనే రాష్ట్ర ప్రభ ుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలం గాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నాను. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బడ్జెట్ లోనైనా అవసరమైన నిధు లు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ ్మల్ని కోరుతున్నాను.వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాం ఇంచాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బడ్జెట్ కేటాయింపుల్లో విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..

### సీపీ సజ్జనార్ కీలక సూచనలు..



హైదరాబాద్ : ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్, తదితర రంగాలు దూసుకెళ్తున్నాయి. అయితే సాంకేతికత పెరిగిన నేపథ్యంలో ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్ లను ఆశ్ర యిం చడం సాధారణంగా మారింది. అయితే ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఇంజిన్ వెబ్ సైట్లలో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలు.. తస్మాత్ జాగ్రత్తఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం మనకు అలవాటు. అయితే, ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోంది. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలి. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉంది.నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈఓ) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయి.

## స్టాలిన్ కు సుప్రీంకోర్టు షాక్

## తమిళనాడులో ఏంటీ సంస్కృతి



తమిళనాడు: ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధ మమ వుతున్న తమిళనాడుస్టాలిన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇవాళ గట్టి షాక్ ఇచ్చి ంది. ఉచిత పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండి పడింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న ఉచిత పథకాల సంస్కృతిపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇంతకీ సుప్రీంకోర్టు ఆగ్ర హానికి కారణమైన తమిళనాడు ఉచిత పథకాల అంశం ఏంటో ఓసారి చూద్దాం.. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి తాజాగా పేదలకు ఉచిత విద్యుత్ ఇచ్చే విషయంలో 2024 నాటి విద్యుత్ చట్టంలోని నిబంధనలు అడ్డంకిగా మారాయి. దీంతో 2024 నాటి విద్యుత్ సవరణ నిబంధనలలోని నిబంధన 23ని సవాలు చేస్తూ తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థ సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఈ నిబంధన నుంచి తమ ఉచిత పథకానికి మినహాయింపు ఇవ్వాలని కోరింది. దీనిపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.ఎన్నికలకు ముందు తమిళనాడులో ఉచిత పథకాల పంపిణీపై సుప్రీంకోర్టు ఈ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు కూడా బలమైన సందేశాన్ని పంపింది. మీరు ఉచిత ఆహారం, ఉచిత విద్యుత్, ఉచిత సైకిల్ ఇవ్వడం ద్వారా తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

### అక్రమ కేసులు పెడుతున్న పోలీసు అధికారులను వదిలి పెట్టబోం

ఆదిలాబాద్ : ప్రజలిచ్చిన తీర్పును గౌరవిం చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు పాల్ప డుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరో పించారు. కాంగ్రెస్ అడుగులకు మడుగులు ఒత్తు తున్న పోలీసుల అధికారులపై చట్టప రంగా చర్యలు తీసుకుంటామని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభు త్వమేనని, వదిలి పెట్టబోమని హెచ్చ రించారు.ఆదిలాబాద్ జైలులో ఉన్న మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గురువారం పరామర్శించారు. అనంతరం జైలు బయట హరీష్‌రావు మీడియాతో మాట్లా డారు. క్యాతనపల్లి మున్సిపల్‌లో 22 స్థానాలకు గాను 14 స్థానాలను బీఆర్ఎస్ గెలిస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా, చైర్మన్ ఎన్నిక రోజు కావాలనే పోలీసు బందోబస్తు లేకుం డా చేసి, చైర్మన్ ఎన్నిక జరగకుండా వాయిదా పడేలా చేశారని ఆరోపించారు.అధికారులు,



పోలీసుల సమక్షంలో, మంత్రి వివేక్ చూస్తు ండగానే దళిత, గిరిజన, మహిళా కౌన్సి లర్లపై దౌర్జన్యంగా, అసభ్యంగా ప్రవర్తించారని విమ ర్శించారు. బాల్క సుమన్, కోవ లక్ష్మిలను లోపలికి పంపించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రిని ఎలా పంపిస్తారని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని పేర్కొన్నారు. బీఆ ర్ఎస్ నాయకులే దాడులు చేశారంటూ పోలీ సులు అక్రమ కేసులు నమోదు చేసి బాల్క సుమ న్‌ను అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం౦శారు. క్యాతన్‌పల్లి, జనగామ, ఇబ్రహీంపట్నం, ఆమ నగల్ లో బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను పోలీసు బలగాలతో భయభ్రాంతులకు గురిచే శారని ఆరోపించారు. జనగామలో ఓటింగ్ కోసం బీఆర్ఎస్ కౌన్సిలర్ చేతి పైకెత్తితే, వెనుక నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు చేతులు పట్టి లాగి బెదిరించే పేర్కొన్నారు.

## సిద్దిపేట నుంచే హరీష్ పై పోటీ, ఇక ఉండదు

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం. జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఖాయ మైంది. మే లో కొత్త పార్టీ ప్రకటనకు రంగం సిద్దం అవుతోంది. ఇప్పటికే ఎన్నికల సంఘం వద్ద ఈ మేరకు కస రత్తు జరుగుతోంది. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే అసె ంబ్లీ స్థానం పైన కవిత తాజా గా స్పష్టత ఇచ్చారు. భవిష్యత్ లో బీజేపీ.. బీఆర్ఎస్ ఉండవంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేసారు. అయితే.. కవిత బీఆర్ఎస్ లక్ష్యంగా తన పార్టీ అభ్యర్దులను బరిలోకి దించేలా ప్లాన్స్ సిద్దం చేస్తున్నట్లు కనిపి స్తోంది. త్వరలోనే రాజకీయంగా తన కార్యాచరణ ప్రకటించేందుకు కవిత సమాయత్తం అవు తున్నారు.జాగృతి అధ్యక్షురాలు.. కేసీఆర్ కుమార్తె కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేసారు. తన తొలి ప్రాధాన్యత సిద్దిపేట.. రెండో ప్రాధాన్యత బోధన్ గా ఉందని వెల్లడించారు. సామాజిక తెలంగాణయే తన ధ్యేయమని, 2029 ఎన్నికల్లో ఈ రెండు నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని చెప్పిన కవిత.. ప్రజలు సూచించిన పేరునే తన పార్టీకి పెడతామని తేల్చి చెప్పా రు. తన కొత్త పార్టీ గురించి ప్రస్తుతం ప్రక్రియ కొనసా గుతుందని.. ఎన్నికల సంఘం వద్ద ప్రాసెస్



జరుగుతుందని వివరించారు. కాగా.. భవిష్యత్ లో బీజేపీ, బీఆర్ఎస్ ఉండదని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. ఎన్నికల వరకు తామే ప్రధాన ప్రతిప క్షమని కవిత చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఒకప్పుడు మంత్రులు ఎర్రవల్లికి పోయేవారని.. ఇప్పుడు ఢిల్లీకి పోతున్నారని వ్యాఖ్యానించారు. కాగా... కవిత తాజా కార్యా చరణ గమనిస్తే.. బీఆ ర్ఎస్ లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు స్పష్టం అవుతోంది. హరీష్ నియోజకవర్గం ఎంపిక వెను క కవిత భారీ టార్గెట్ ఉన్నట్లు కనిపిస్తోంది.కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన నాటి నుంచి హరీష్ ను ప్రధానంగా టార్గెట్ చేస్తు న్నారు. సిద్ధిపేట ఎవరి జాగీరు కాదని ఈ సంద ర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సిద్దిపేట ప్రైవేట్ ప్రాపర్టీగా మార్చుకున్నారని గతంలోనే కవిత విమర్శించారు. 2028లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కవిత సిద్దిపేట నుంచి పోటీ చేయడం ఖాయమని తాజా వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది. అదే విధంగా కేసీ ఆర్ కుమార్తెగా సిద్దిపేట లో సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని భావిస్తున్నారు. అంతే కాదు ఎక్కువ సార్లు గెలిచినందువల్ల హరీష్ రావు మీద యాంటీ ఇంకెంబెన్సీ కూడా ఉందని అంట ున్నారు. మొత్తానికి మాస్టర్ ప్లాన్ తోనే కవిత ముందుకు సాగు తున్నారనేది స్పష్టం అవుతోంది. అయితే... బీఆర్ఎస్, బీజేపీ పైన కవిత చేస్తున్న వ్యాఖ్యల వెనుక అసలు టార్గెట్ ఎవరనేది క్లారిటీ ఇస్తున్నారు. కొత్త పార్టీ ప్రకటన రాజకీయ ఇవ్వనున్నారు.

### ఏపీకి రావాల్సిన ఆదాయం చంద్రబాబు,

## సహచర మంత్రుల జేబుల్లోకి

: వైఎస్ జగన్ ఆరోపణ




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్న ఆదాయం పురోగతి సాధించాల్సి ఉండగా తిరుగమనంలో ఉంటుందని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ఆ రోపిం చారు. రావాల్సిన ఆదాయం చంద్ర బాబహచర మంత్రుల జేబుల్లోకి వెళుతుం డడం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గు తుందని విమర్శించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు పాలన తీరును తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. చంద్రబాబు చెప్పేవన్నీ గారడీ లెక్కలేనని, పబ్లిసిటీ పీక్.. పర్ఫామెన్స్ వీక్ అంటూ ఎద్దేవా చేశారు. తప్పుడు లెక్కలతో తన డప్పు తానే కొట్టుకు ంట ున్నాడని ఆరోపించారు. కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ విడుదల చేసిన నివేదికలో ఆదాయం రాబడిలో ఏపీ 22 వ స్థానంలో ఉందని, చివరి నుంచి రెండోస్థానంలో ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు అసమర్దతే ఇందుకు కారణమని పేర్కొన్నారు.కేవలం రెండేళ్ల కాలానికి 1.97శాతం పెరుగుదల ఉందని ఆరోపించారు. చంద్రబాబు మాత్రం 2024-25లో 11.75 శాతంతో, 2025-26 10.75 శాతం అభివృద్ధితో దూసుకుపోతున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ విమర్శించారు. రాష్ట్రానికి ఆదాయం రావడం లేదని, తగ్గుదల మాత్రమే ఉందని వెల్లడి ంచారు.మద్యం, ఇసుక, సిలికాన్ , ప్రభుత్వ భూములు ఎడాపెడా నచ్చిన వ్యక్తులకు దోచుకు ఎడుతూ జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ పర్య టనలకు ప్రత్యేక హెలికాప్టర్, విమానాలున్నాయని, చేస్తున్నారని విమర్శించారు.

# గీతంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.





**సంగారెడ్డి, ఫిబ్రవరి 19,మన మహతి న్యూస్ :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం (ఫిబ్రవరి 19న) ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా, ప్రాంగణంలో నెలకొని ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. శివాజీ శాశ్వత వారసత్వాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలలో, ఆయనను భారతదేశపు గొప్ప యోధ రాజులు, దార్శనిక పాలకులలో ఒకరిగా గుర్తుచేసుకున్నారు. సైనిక నాయకత్వం మాత్రమే కాకుండా, ఆదర్శప్రాయమైన పరిపాలన, న్యాయం పట్ల నిబద్ధత, అన్ని వర్గాల పట్ల గౌరవానికి కూడా ఆయన ప్రసిద్ధి చెందారని కొనియాడారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మతో కలిసి మరాఠా నాయకుడికి పుష్పగుచ్ఛాలు అర్పించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కూడా ఈ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని, శివాజీ మహారాజ్ ధైర్యం, సుపరిపాలన, సామాజిక సామరస్యం యొక్క ఆదర్శాలను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా, ఒక అధ్యాపకుడు, ఒక భద్రతాధికారి, ఒక విద్యార్థి ప్రతినిధి శివాజీ యొక్క అద్భుత విజయాలు, చారిత్రక సంఘటనలను వివరించారు. ముఖ్యంగా, శివాజీ మహారాజ్ వంశంతో ముడిపడి ఉందని నమ్ముతున్న మరాఠీ కుటుంబానికి చెందిన విద్యార్థి వక్త, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం, విలువలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. సమకాలీన సమాజంలో శివాజీ మహారాజ్ విలువల ఔచిత్యాన్ని విద్యార్థి లైఫ్ మేనేజర్, ఈ కార్యక్రమ సమన్వయకర్త ఫిజా అహ్మద్ వివరించారు. భారతదేశం అంతటా, అంతకు మించి తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్న శివాజీ మహారాజ్ రూపొందించిన నాయకత్వం, సమగ్రత, ఐక్యత యొక్క ఆదర్శాలను నిలబెట్టడానికి పునరుద్ధరించిన ప్రతిజ్ఞతో వేడుక ముగిసింది.

# గీతంలో ప్రయోగాల రూపకల్పనపై కార్యశాల.






**సంగారెడ్డి, ఫిబ్రవరి 19,మన మహతి న్యూస్ :**
జేఎంపీ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), గణాంక ఆప్టిమైజేషన్' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. 'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పనను సమగ్రపరచడం' అనే అంశంపై రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20-21) నిర్వహించిన సదస్సుకు సన్నాహకంగా దీనిని ఏర్పాటు చేశారు.జేఎంపీ సాంకేతికతను ఉపయోగించి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డీవోఈ, గణాంక ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను వర్తింపజేయడంపై ఆచరణాత్మక విధానాలపై కార్యశాల దృష్టి సారించింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, కేస్ స్టడీల ద్వారా ప్రయోగాత్మక రూపకల్పన, డేటా విశ్లేషణ, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో పాల్గొన్న వారు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.
జేఎంపీ అకడమిక్-ఇండియా అధిపతి మురళీధరన్ ఆనంద మూర్తి ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బలమైన ఔషధ పరిశోధన కోసం సమర్థవంతమైన, క్రమబద్ధమైన ప్రయోగాలను నొక్కి చెప్పే స్క్రీనింగ్, ఆప్టిమైజేషన్ డిజైన్లు, ఫార్ములేషన్, మిక్స్ చర్ డిజైన్లు, కస్టమ్ డిజైన్ స్ట్రాటజీలు, క్యూబీడీ సూత్రాలు వంటి కీలక భావనలను ఆయన పరిచయం చేశారు.స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని తన స్వాగత ప్రసంగంలో వర్క్ షాపు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పూజా మిట్టల్ వందన సమర్పణ చేయగా, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

# శివాజీ మహారాజ్ ధైర్యం,వీరత్వానికి ప్రతీక

**-- ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి...**

**- తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గశీ. ఉట్కూరు. మండలం.చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యానికి,వీరత్వానికి ప్రతీక అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.గురువారం మండల పరిధిలో జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని,తన రాజ్యంలో ఆడవాళ్ళ అందరినీ మరియు తన శత్రురాజ్యం స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు,కుంకుమ,చీరలు ఇచ్చేవారని అలాంటి వీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలన్నారు.మన పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ సామాజిక విలువలు,దేశ ప్రాముఖ్యత,ఆడవాళ్లను గౌరవించే విధంగా నడుచుకునే సంస్కృతి,సంప్రదాయాలను తప్పకుండా నేర్పించాలని తెలిపారు.శివాజీ మహారాజ్ జీవితాన్ని చిన్నారులు,యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను యావత్ ప్రజలు పాటించాలని కోరారు.ఫిబ్రవరి 19 న శివాజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు భానుప్రియ,నందిని,అమృత, అప్సియ,చరిత,పల్లవి, శ్రీకాంత్,సాయి కృష్ణ, శివకుమార్,జశ్వశీత్ తదితరులు పాల్గొన్నారు.శివాజీ మహారాజ్ ధైర్యం,వీరత్వానికి ప్రతీక.



ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి...
తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్...
మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గశీ. ఉట్కూరు. మండలం.చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యానికి,వీరత్వానికి ప్రతీక అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.గురువారం మండల పరిధిలో జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని,తన రాజ్యంలో ఆడవాళ్ళ అందరినీ మరియు తన శత్రురాజ్యం స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు,కుంకుమ,చీరలు ఇచ్చేవారని అలాంటి వీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలన్నారు.మన పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ సామాజిక విలువలు,దేశ ప్రాముఖ్యత,ఆడవాళ్లను గౌరవించే విధంగా నడుచుకునే సంస్కృతి,సంప్రదాయాలను తప్పకుండా నేర్పించాలని తెలిపారు.శివాజీ మహారాజ్ జీవితాన్ని చిన్నారులు,యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను యావత్ ప్రజలు పాటించాలని కోరారు.ఫిబ్రవరి 19 న శివాజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి సెలవు దినంగా ప్రకటించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు భానుప్రియ,నందిని,అమృత, అప్సియ,చరిత,పల్లవి, శ్రీకాంత్,సాయి కృష్ణ, శివకుమార్,జశ్వశీత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని మతాల ప్రజలు ఒకే కుటుంబంలా ఉండాలి

**గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ**

**మసీదుకు సైరన్ బహుకరించిన సర్పంచ్ భాగ్యమ్మ**

**మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్‌కు, ఉపసర్పంచ్ కు శాలువాతో సన్మానం**







**కొత్తగూడ :** గ్రామంలో అన్ని మతాల ప్రజలు ఒకే కుటుంబంలా ఉండాలనీ కొత్తగూడ గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ అన్నారు.గురువారం రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరసోదరీ మణులు ఆచరించే ఉపవాస దీక్షలకు సమయ అలర్ట్ అందించాలనే సదుద్దేశంతో కొత్తగూడ మండల కేంద్రంలోని మజీద్ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మత పెద్దల సమక్షంలో మల్లెల భాగ్యమ్మ కొత్తగూడ మజీద్‌కు సైరాన్‌ను బహుకరించారు.ఈ సందర్భంగా మల్లెల భాగ్యమ్మ మాట్లా డుతూ...రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ప్రతిరోజూ ఉదయం సహరి సమయానికి మేల్కొనడం, సాయంత్రం ఇఫ్తార్ సమయంలో ఉపవాసం విరమించడం జరుగుతుందని, ఆ వేళలను సరిగ్గా గుర్తు చేసేందుకు ఈ సైరన్ ఎంతో ఉపయోగపడుతుందని సైరన్ ద్వారా సమయపాలన సులభతరం అవుతుందని రంజాన్ మాసం సహనం, దానధర్మం, మానవత్వానికి ప్రతీక. మన గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరూ ఒక కుటుంబంలా ఉండాలి. ఒకరి పండుగలో మరొకరు భాగస్వాములు కావడమే నిజమైన ఐక్యత అని అన్నారు.అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ మల్లెల భాగ్యమ్మను , ఉపసర్పంచ్ కంగాల రాజశేఖర్ కు శాలువాతో సత్కారించి ముస్లిం సోదరుల అవసరాన్ని గుర్తించి సైరన్ బహుకరించడం అభినందనీయం. మతభేదాలు లేకుండా అందరినీ కలుపుకొని పనిచేస్తున్న సర్పంచ్‌కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీద్ కమిటీ అధ్యక్షులు అజ్మీర్,మత గురువు ముద్దసిర్, మతపెద్దలు యాకుబ్ పాషా లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్,సద్దాం,బిరుదు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలోని డ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ డఉపసర్పంచ్





**వరంగల్ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**
సంగెం మండల పెద్ద తండ గ్రామం లో అంగన్వాడీ కేంద్రంలోని డ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ డఉపసర్పంచ్ గుగులోత్ వినోదరవీందర్ నాయక్ మరియు యూత్ సంగశీ ప్రసిడెంట్ గుగులోత్ శ్రీకాంత్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద తండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకోవాలని సచించారు ప్రభుత్వ పాఠశాలలో చదువు కున్నవారు ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్ ఇంజినీర్లు గొప్ప గొప్ప ఆపిసర్లు అవుతున్నారు. వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు ఆరోగ్యకరమైన మరియు ప్రభుత్వ నియమావళి ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిందిగా నిర్వాహకులకు సూచించడం జరిగింది. బోజన నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నరు...

## లావుడియా రాందాస్ నాయక్ పెద్దకర్మ మరియు సంతాప సభ కు హాజరై పూలమాలవేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చిన కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ రాజు నాయక్ హరి సింగ్



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 19 న్యూస్** హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం పోలీస్ కాలనీలో ఈరోజు లావుడియా రామ్ దాస్ ఆర్టిసి డిపార్ట్మెంట్లో డ్రైవర్ గా వృత్తిలో ఉండగా ఆరోగ్యం సమస్యతో మరణించడం జరిగింది ఇవాటితో తొమ్మిదో రోజు సందర్భంగా పెద్దకర్మ మరియు సంతాప సభ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ భూక్య హరి సింగ్ నాయక్ సునీల్ నాయక్ రవినాథ్ రమేష్ శ్రీను నాయక్ మహేష్ రవీందర్ చుక్కి బాయి అరుణ్ పులి రాజు బిల్డర్ రాజు పనియా అచ్చులాల్ రాజు స్వరూప కమల కావ్య దివ్య రఘురాం ప్రమీల మొదలైన వారి కుటుంబ సభ్యులు పాల్గొని రాందాస్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి పెద్దకర్మ మరియు సంతాప సభ లో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు

## ఏమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డిని డ ఆలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి. అయిజ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం సత్కారం!



**జోగులాంబ గద్వాల జిల్లా,** ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీలో నూతన చైర్మన్ సి.ఎం. సురేష్ , వైస్‌చైర్మన్ మాల నర్సింహులు , వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు...ఉమ్మడి జిల్లా ఏ మ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి ని డ ఆలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి, బుకాయిస్తూ శాలువాతో సత్కరించారు!,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## శివాజీ మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకులు.

**సంగారెడ్డి,ఫిబ్రవరి 19,మన మహతి న్యూస్ :**



ఛత్రపతి శివాజి మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమం పురస్కరించుకొని సంగారెడ్డి బై పాస్ రోడ్డు 12వార్డ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి కాంటెస్ట్ కాండేట్ సాహితీ రాము మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశ పోరాట చరిత్రలో వీరుడా నిలిచిన బహుజన చక్రవర్తి అని ఆయన తన చిన్న నాటి నుండే భారతీయుల సంస్కృతిక ఆత్మ గౌరవ పోరాటం చేయడంలో గొప్ప ధైర్య వంతుడని అయన పాలన సైతం బహుజనుల హితం కోసం కొనసాగిందని అందుకే ఆయన బహుజన చక్ర వర్తిక ఖ్యాతి పొందరని ఆయన జీవిత చరిత్ర ను నేటి యువత ఆదర్శనంగా తీసుకోని సమాజం లో జరుగున్న అన్యాయలు దౌర్జన్యల పై పోరాటం చేసి బహుజనులహక్కుల సాధన కు నేటి తరం యువత కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,ప్రతాప్, శ్రీనివాస్, విట్టల్, తదితరులు పాల్గొన్నారు

## ఏఐసీసీ తో తెలంగాణ కాంగ్రెస్ నేతల భేటీ



**మన మహతి.న్యూస్. ప్రతినిధి.** ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ ముఖ్య నేతలతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్ సమావేశం. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర క్రీడా, యువజన సర్వీ సుల, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఇతర మంత్రులు

## ఘనంగా ఎంపీ రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఆద్వర్యంలో





**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి మాట్లాడుతూ.. మాటల్లో నిబద్ధత, చేతల్లో పారదర్శకత కలిగిన గొప్ప నాయకుడు రఘురాం రెడ్డి గారని అన్నారు. ఎంపీ పదవిని ఒక బాధ్యతగా భావించి తన సమర్ధ నాయకత్వంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో పూణెశీ. శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండీ. గౌస్ పాషా, సర్పంచులు తాటి.అనిత, అజ్మీరా.లైలా, లావుడ్యా.పూర్ణ, బోడ.సంతు, బండ.వెంకటేశ్వర్లు, దరవాత్.దుబలో, దారవత్.గణేష్, యాసారపు.నరసింగరావు, వార్సా.నరసింహారావు. మాచర్ల. శ్రీనివాస్, ఉబ్బని.రాజు, పాయం.లక్ష్మినర్సు,కుర్సం.రమేష్, వజ్జ.వెంకటేష్,కోరం.నరేష్, ఎట్టి.వెంకన్న, నగేష్, మైలరం.నరేష్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరువూరు పట్టణంలో కేడీసీసీ బ్యాంకు కార్యాలయం ఎదుట 4.వ రోజు కొనసాగుతున్న సహకార సంఘాల సిబ్బంది ధర్నా

**మాన మహతి:ప్రతినిధి భ్రమరాంబతిరువూరు న్యూస్:ఫిబ్రవరి.20**



తిరువూరు పట్టణంలో కేడీసీసీ బ్యాంక్ కార్యాలయం ఎదుట తిరువూరు నియోజకవర్గ పరిధిలోని తిరువూరు, గంపలగూడెం,ఎ.కొండూరు మరియు విసన్నపేట మండలాల సహకార సంఘాల సిబ్బంది అందరూ ధర్నా మరియు నిరవధిక సమ్మె లో భాగంగా ఈరోజు 4.వ రోజు పాల్గొన్నారు.

జీవో నెం 36.అమలు చేయాలని, 2019.నుంచి 2024.వరకు పెండింగ్లో ఉన్న పీఆర్సీలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.2019.నుంచి సహకారం సంఘం లో చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.గ్రాట్యూటీ చట్ట ప్రకారం చెల్లించాలని సహకార సంఘాల ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు ను 60.నుండి 62.కు పెంచాలని గత 70.రోజుల నుంచి దశల వారీగా ఆందోళనలు మరియు సమ్మె చేస్తున్నామని డిమాండ్స్ అన్ని సాధించే వరకు పోరాడతమని ఈ విధంగానేఈ సమస్యను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తూ త్వరలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా పునుకొంటామని అప్పక్స్ ఏపీపీ ఎస్,జేఏసీ నాయకులు బొల్లినేని రఘురామ్ తెలిపినారు

## ఐఐటీ హైదరాబాద్‌లో మీవీజు టెక్ కనెక్ట్ 2026 ప్రారంభోత్సవం

## -- ఆవిష్కరణలు, పరిశ్రమల భాగస్వామ్యంతో వృద్ధి దిశగా అడుగు.

**- MSME టెక్ కనెక్ట్ 2026 ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, -సూక్ష్మ--చిన్న--మధ్యతరహా పరిశ్రమలు (MSME), పెట్టుబడిదారులు మరియు పరిశ్రమ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సాంకేతికతల వాణిజ్యీకరణను వేగవంతం చేస్తుంది.**

**- సాంకేతిక ప్రదర్శన (టెక్నాలజీ ఎగ్జిబిషన్), పరిశ్రమ అనుసంధానం ( ఇండస్ట్రీ మ్యాచ్ మేకింగ్), పిచ్ సెషన్లు మరియు లైసెన్సింగ్ క్లినిక్స్ ద్వారా పరిశోధన మరియు స్టార్టప్ ఆవిష్కరణలు వాస్తవ ప్రపంచంలో అమలుకు దోహదపడుతున్నాయి.**

**- ఈ కార్యక్రమం, ఐఐటీ హైదరాబాద్‌లోని బలమైన స్టార్టప్ మరియు ఔత్సాహికత ( వ్యవస్థాపకత) సంస్కృతిని ప్రతిబింబిస్తూ, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఆఫీస్ (టీటీఓ) మరియు విద్యార్థుల ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ మద్దతుతో మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.**










**సంగారెడ్డి, ఫిబ్రవరి 19,మన మహతి న్యూస్ :**

ఐఐటీ హైదరాబాద్‌లో మీవీజు టెక్ కనెక్ట్ 2026 ప్రారంభం, సాంకేతికతల వాణిజ్యీకరణను వేగవంతం చేయడం మరియు భారతదేశంలోని మీవీజు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా నిర్వహించబడుతున్న మూడు రోజుల జాతీయ వేదికకు నాంది పలికింది. భారత ప్రభుత్వంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ( ఆధ్వర్యంలోని మీవీజు-రాజxూ కార్యక్రమం కింద, హైదరాబాద్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఆఫీస్ () ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఈ వేదిక ద్వారా ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, మీవీజులు, కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులు, పరిశోధనా సంస్థలు మరియు విధాన రూపకర్తలు ఒకచోట చేరి, ప్రయోగశాల నుంచి మార్కెట్ వరకు సాంకేతిక పరిష్కారాల ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి పరస్పర సహకారాన్ని పెంపొందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో విస్తృత స్థాయి సాంకేతిక ప్రదర్శన మరియు డెమోన్స్ట్రేషన్లు, పరిశ్రమ--సాంకేతిక మ్యాచ్మేకింగ్ సెషన్లు, పెట్టుబడిదారులు ఒ పరిశ్రమల పిచ్ సెషన్లు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఒ లైసెన్సింగ్ క్లినిక్స్, అలాగే నిపుణుల ఉపన్యాసాలు మరియు ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి.ప్రదర్శనలో అగ్రిటెక్, హెల్త్‌టెక్, బయోటెక్, ఒ డేటా, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ ఒ క్లీన్టెక్, మెటీరియల్స్, తయారీ, మొబిలిటీ, ఏరోస్పేస్, స్మార్ట్ సిటీస్, ఎడ్‌టెక్, పర్యావరణం, ఫుడ్‌టెక్ మరియు ఫార్మాస్యూటికల్స్ వంటి విభాగాల్లో అత్యాధునిక సాంకేతికతలు, పేటెంట్లు, ప్రోటోటైపులు మరియు పరిశ్రమకు సిద్ధమైన ఆవిష్కరణలు ప్రదర్శించబడ్డాయి. ఈ వేదిక ద్వారా మీవీజులు మరియు పరిశ్రమ ప్రతినిధులు పైలట్ అమలు అవకాశాలు, విస్తరణ భాగస్వామ్యాలు మరియు వాణిజ్యీకరణ సహకారాలపై అవకాశాలను పరిశీలించారు.అదనంగా, బౌద్ధిక స్వత్తి (గ్రా) సేకరణ ఖర్చులపై రీయింబర్స్‌మెంట్ మద్దతు వంటి ప్రభుత్వ పథకాలపై మీవీజులకు మార్గనిర్దేశం అందించబడింది. అలాగే, సాంకేతికత ప్రదాతలు, పరిశోధనా ప్రయోగశాలలు, ఇన్క్యుబేటర్లు, యాక్సిలరేటర్లు మరియు ఫండింగ్ ఏజెన్సీలతో ప్రత్యక్ష పరస్పర చర్యలకు ఈ కార్యక్రమం అవకాశాన్ని కల్పించింది.ఈ కార్యక్రమానికి శ్రీ సి.ఎస్.ఎస్. రావు, ×జుణూ, జాయింట్ డైరెక్టర్ ఒ హెడ్ ఆఫ్ ఆఫీస్, మీవీజు-- డెవలప్‌మెంట్ ఒ ఫెసిలిటేషన్ ఆఫీస్, హైదరాబాద్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీవీజు టెక్ కనెక్ట్ లో భాగస్వామి కావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ××ు హైదరాబాద్ మరియు భారత ప్రభుత్వంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖకు నా హృదయపూర్వక అభినందనలు. ఆవిష్కరణలు మార్కెట్‌కు చేరినప్పుడే అవి నిజమైన అర్థాన్ని సంతరించుకుంటాయి. పరిశోధన పత్రాలు, ప్రచురణలకే పరిమితం కాకుండా, ఉపాధి సృష్టి, మీవీజుల బలోపేతం మరియు జీడీపీలో స్పష్టమైన వాటా కలిగించేలా ఆవిష్కరణలు రూపాంతరం చెందాలి. అకాడమిక్ ఆవిష్కరణలు మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో మీవీజు టెక్ కనెక్ట్ఒక కీలక వేదిక.ఈ కార్యక్రమం చర్చలకే పరిమితం కాకుండా, వాణిజ్యీకృత సాంకేతికతలు, శక్తివంతమైన మీవీజులు మరియు విస్తరణయోగ్య పరిష్కారాల రూపంలో స్పష్టమైన ఫలితాలకు దారితీయాలి. కలిసి పనిచేద్దాం, వాణిజ్యీకరించుదాం, ప్రపంచ స్థాయిలో పోటీ పడుదాం" అని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డా. లూయిస్ బోయ్సెన్, కౌన్సిలర్ -- గ్రా=,రాయల్ డానిష్ రాయబార కార్యాలయం, మేధోసంపత్తి హక్కులు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలపై దృష్టి సారిస్తూ, ఈ కార్యక్రమంలో భాగం కావడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే, గ్రా= ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి అవసరమైన ప్రధాన దృష్టి ప్రాంతాలు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఆఫీసుల కీలక ప్రక్రియలు, మరియు డెన్మార్క్ ఔత్సాహికత (వ్యవస్థాపకత) వ్యూహంపై విలువైన అవగాహనను పంచుకున్నారు.

మీవీజు టెక్ కనెక్ట్ ను ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించడంలోని ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, డైరెక్టర్, ××ు హైదరాబాద్, మాట్లాడుతూ: "ఐఐటీ హైదరాబాద్‌లో ఆవిష్కరణలు ప్రయోగశాలలకే పరిమితం కావు---అవి స్టార్టప్‌లు, సాంకేతికతలు మరియు సామాజిక ప్రభావంగా రూపాంతరం చెందుతాయి. ఇన్క్యుబేషన్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వ్యవస్థలతో పాటు, విద్యార్థులు తరగతి గదులను దాటి వాస్తవ ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు రూపొందించేలా మా పర్యావరణ వ్యవస్థ ప్రోత్సహిస్తోంది. మానవత్వం కోసం సాంకేతికతలో ఆవిష్కరణ మరియు ఆవిష్కరణ." అనే మా సంకల్పానికి అనుగుణంగా, పరిశోధన ప్రతిభను పరిశ్రమ ఆమోదంతో అనుసంధానించి, మీవీజుల కోసం విస్తరణయోగ్య వృద్ధిని సాధించడంలో మీవీజు టెక్ కనెక్ట్ 2026 కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు.ఇదే సందర్భంలో, డా. ప్రదీప్ యేముల, ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఫెసిలిటేషన్ సెంటర్ (ఙఖీజ), ××ు హైదరాబాద్, మాట్లాడుతూ: "టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఆఫీస్ (టీటీఓ), స్టార్టప్ ఇన్క్యుబేషన్ కార్యక్రమాలు, పరిశ్రమ భాగస్వామ్యాలు మరియు విద్యార్థుల ఆధ్వర్యంలోని ఆవిష్కరణ సంస్కృతి ద్వారా ఐఐటీ హైదరాబాద్ బలమైన ఆవిష్కరణ మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను నిర్మించింది. పేటెంటింగ్, లైసెన్సింగ్ మరియు వాణిజ్యీకరణ మార్గాలను చురుకుగా ప్రోత్సహిస్తూ, పరిశోధన ఫలితాలను అమలు చేయదగిన సాంకేతికతలుగా మారుస్తోంది. మీవీజు టెక్ కనెక్ట్,వంటి కార్యక్రమాలు అకాడమియా మరియు పరిశ్రమల మధ్య ఉన్న అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తాయి" అని తెలిపారు.రాబోయే రెండు రోజుల పాటు కొనసాగనున్న మీవీజు టెక్ కనెక్ట్ 2026, కొత్త భాగస్వామ్యాలు, లైసెన్సింగ్ ఒప్పందాలు మరియు పైలట్ అమలు కార్యక్రమాలకు దారితీసి, అకాడమియా, స్టార్టప్‌లు మరియు భారతదేశ మీవీజు రంగం మధ్య ఉన్న వంతెనను మరింత బలపరుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

2008లో స్థాపితమైన ××ు హైదరాబాద్ (ఐఐటీ హైదరాబాద్), కేవలం 17 సంవత్సరాల స్వల్ప కాలంలోనే విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి మరియు స్టార్టప్‌ల రంగాల్లో గణనీయమైన స్థాయిని సాధించింది.

నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (చీ×=ఖీ)--2025లో, ఐఐటీ హైదరాబాద్ ఇంజినీరింగ్ సంస్థల విభాగంలో 7వ ర్యాంక్ను (ఈ ఏడాది ఒక ఫస్ట్-జెనరేషన్ ఐఐటీని అధిగమిస్తూ) సాధించడంతో పాటు, ఇన్నోవేషన్ విభాగంలో 6వ ర్యాంక్ను దక్కించుకుంది. చీ×=ఖీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఐఐటీ హైదరాబాద్ ఎప్పటికీ టాప్--10 ఇంజినీరింగ్ సంస్థలలో తన స్థానాన్ని నిలుపుకుంటూ వస్తోంది.

ఘూ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో ఐఐటీ హైదరాబాద్ 664వ ర్యాంక్, అలాగే ఘూ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 270వ ర్యాంక్ను సాధించింది. ఫ్యాకల్టీకి గల సైటేషన్ల పరంగా ప్రపంచంలోని అత్యుత్తమ టాప్ 10 శాతం గ్లోబల్ సంస్థలలో ఐఐటీ హైదరాబాద్ నిలిచింది.

అదేవిధంగా, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ (ూఖ) మరియు ఎల్సెవియర్ సంయుక్తంగా విడుదల చేసిన 2025 గ్లోబల్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితాలో, రెండు వర్గాలలో కలిపి 31 మంది ఫ్యాకల్టీ సభ్యులు 46 స్థానాలు దక్కించుకోవడం విశేషం. "(××ుం)" అనే నినాదంతో, ఐఐటీ హైదరాబాద్ పరిశోధన మరియు ఆవిష్కరణలలో నిరంతరం ఉత్తమత సాధించే దిశగా ముందుకు సాగుతోంది.

ప్రస్తుతం ఐఐటీ హైదరాబాద్‌లో 340కి పైగా పూర్తి కాల ఫ్యాకల్టీ, 350కి పైగా నాన్-టీచింగ్ సిబ్బంది, మరియు 5,800కి పైగా విద్యార్థులు ఉన్నారు. ఇందులో పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు సుమారు 60 శాతంగా ఉండటం, సంస్థ యొక్క బలమైన పరిశోధనా దృష్టిని ప్రతిబింబిస్తుంది.

మొత్తం 5,320కి పైగా పరిశోధన ఒ అభివృద్ధి (=ఒణ) ప్రాజెక్టులు, రూ. 1,680 కోట్ల విలువతో కొనసాగుతున్నాయి. 2024--25 విద్యా సంవత్సరంలోనే రూ. 335 కోట్లకు పైగా పరిశోధన నిధులు లభించగా, ఇది ఒక్కో ఫ్యాకల్టీకి సగటున రూ.1 కోటికి పైగా నిధులుగా నిలిచి, ఐఐటీలలో అత్యధిక పర్-కాపిటా ఫండింగ్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది.

ఇప్పటివరకు ఐఐటీ హైదరాబాద్‌కు

13,050కి పైగా పరిశోధనా ప్రచురణలు,

2,50,400కి పైగా సైటేషన్లు,

156 హ్-ఇండెక్స్,

710కి పైగా పేటెంట్లు (2025లోనే 250 పేటెంట్లు -- ఒక్కో ఫ్యాకల్టీకి సగటున 0.75 పేటెంట్లు),

మరియు సుమారు 335కి పైగా స్టార్టప్‌లు ఉన్నాయి.

ఈ స్టార్టప్‌లు కలిపి 1,100కి పైగా ఉపాధి అవకాశాలు సృష్టించడమే కాకుండా, సుమారు రూ. 1,500 కోట్లకు పైగా ఆదాయాన్ని నమోదు చేశాయి.

## భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మనదే: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ








**మన మహతి న్యూస్ మేడ్చల్ - మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 19:**

విలువలతో కూడిన విద్య మరియు నైతికత దేశ సమగ్రతకు ప్రాణాధారమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉద్ఘాటించారు. గురువారం జీడిమెట్లలో (భారత్ డైనమిక్స్ లిమిటెడ్) ఆర్థిక సహకారంతో నిర్మించనున్న 'భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్' శిక్షణా కేంద్రానికి (బాడెన్ పావెల్ మెమోరియల్ హాల్) ఆయన శంకుస్థాపన చేశారు.గవర్నర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:మొబైల్ వాడకంపై హెచ్చరిక: నేటి తరం విద్యార్థులు కేవలం మొబైల్ స్క్రీన్లకే పరిమితం కావడం వల్ల ప్రత్యక్ష అనుభవాలు, కార్యకలాపాలు మరుగునపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒడిలో విద్యార్థులకు ప్రాపంచిక జ్ఞానం అందాలని కోరారు. విద్యా సామాజిక బాధ్యత : కార్పొరేట్ సామాజిక బాధ్యత తరహాలోనే ప్రతి విద్యా సంస్థకు 'విద్యా సామాజిక బాధ్యత' ఉండాలని గవర్నర్ పిలుపునిచ్చారు.బాధ్యతాయుత పౌరులే లక్ష్యం: కేవలం డాక్టర్లు, ఇంజనీర్లను తయారు చేయడం మాత్రమే కాకుండా, సామర్థ్యం మరియు సహృదయం కలిగిన బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడమే విద్యావ్యవస్థ లక్ష్యం కావాలన్నారు. సమన్వయం: స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో పాటు ఎన్.సి.సి , రెడ్ క్రాస్ వంటి సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ దేశ బలోపేతానికి కృషి చేయాలన్నారు.రెండు నెలల్లో నిర్మాణం పూర్తి: స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. దాన కిషోర్‌తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. దాన కిషోర్ (ఋూూ) మాట్లాడుతూ.. గతంలో కేవలం 17,500 మంది మాత్రమే ఉన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ సంఖ్య ప్రస్తుతం అదనంగా 36 వేలకు చేరిందని తెలిపారు. బిడిఎల్ సౌజన్యంతో నిర్మిస్తున్న ఈ శిక్షణా కేంద్రాన్ని రెండు మూడు నెలల్లోనే పూర్తి చేస్తామని, అనంతరం ఇక్కడ భారీ క్యాంపులు నిర్వహిస్తామని వెల్లడించారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ ఇ. నవీన్ నికోలస్ (ఋూూ), బి.ఎస్.జి జాయింట్ సెక్రటరీ డాక్టర్ బి.ఎస్. శర్మ, బిడిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ గాయత్రి ప్రసాద్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డీవో శ్యామ్ ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి



**మన మహతి న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ఆదరణలో దీఖూ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కౌన్సిలర్ నీలప్ప
చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూజా కార్యక్రమం దాని అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు వివేకానంద చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, మీదుగా శివాజీ 396 జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని అక్కడున్న పేషెంట్లకు పాలు,పండ్లు, బెడ్, పంపిణీ నిర్వహించారు అనంతరం లివిశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ భీమేష్.వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ 1630–1680 పశ్చిమ భారతదేశంలో మరఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన యోధుడు, పరిపాలకుడు ఫిబ్రవరి 19, 1630 న శివనేరి కోటలో జన్మించిన శివాజీ, తల్లి జీజాబాయి, తండ్రి షా హజ భోంస్లెల మార్గదర్శకతంలో చిన్న వయసులోనే తర్నా కోటను గెలిచి, గిరిల్లా యుద్ధతంత్రం ( గోరిల్లా వార్ ఫేర్) ద్వారా మొఘల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించి స్వరాజ్యాన్ని నేలకొల్పారు
ఏప్రిల్ 3, 1680న అనారోగ్యంతో రాయఘడ్ కోటలో మరణించారు.శివాజీ భారతీయ చరిత్రలో ధైర్యసాహసాలకు, స్వపరిపాలనకు, హిందూ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచారు.1674 జూన్ 6న రాయఘడ్ కోటలో 'ఛత్రపతి'గా పట్టాభిషేకం చేసుకుని, స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని ప్రకటించారు.ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్, ఏబీవీపీ, బీకేఎస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షుడు రాజీనామా చేయాలి :భూక్య రాజేష్ నాయక్

**మన మహతి న్యూస్ సుజాత నగర్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని సర్వారం సర్పంచ్ అభ్యర్థి భూక్య రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు.జిల్లాలో ఇప్పటివరకు జిల్లా బాడీని నియమించకపోవడం, కార్యవర్గ సమావేశాలు నిర్వహించకపోవడం వల్ల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అన్ని పంచాయతీలలో అభ్యర్థులను నిలబెట్టకపోవడం, నిలబెట్టిన వారికి సరైన సహకారం, ప్రచార సామాగ్రి అందించకపోవడం వంటి చర్యలు పార్టీకి నష్టమని విమర్శించారు.అలాగే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా సభ్యత్వం లేని వ్యక్తులను అభ్యర్థులుగా నిలబెట్టడం, ర్యాలీలు నిర్వహించకపోవడం, పార్టీ



నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల అభ్యర్థులు డిపాజిట్లు కూడా సాధించలేకపోయారని ఆరోపించారు. ఇతర పార్టీలతో లోపాయకారి ఒప్పందాలు చేసుకుని పార్టీకి అన్యాయం జరిగిందని తెలిపారు.గత ఎన్నికల్లో ఒక్క అభ్యర్థిని కూడా గెలిపించలేకపోవడం నాయకత్వ లోపానికి నిదర్శనమని పేర్కొంటూ, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతం కాకుండా రాష్ట్ర పార్టీ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల్లో ఆదరణ ఉన్న గిరిజన నాయకత్వాన్ని ముందుకు తెచ్చి పార్టీ పునర్నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కోయగూడెం సర్పంచ్ అభ్యర్థి జర్పుల భీక్కులాల్ పాల్గొన్నారు

## యు పి ఎస్ దంతెలబోర లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

### ఆడియో సిస్టంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్.

**మన మహతి న్యూస్ పాల్వంచ**
పాల్వంచ రూరల్ దంతెలబోర ప్రాథమికోన్నత పాఠశాల లో ఎర్ర బోరు మరియు సీతారాంపురం నుంచి వచ్చే పిల్లలకు తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాల పంపిణీ కొరకు పాఠశాల హెచ్ ఎం మల్లెంపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమికోన్నత పాఠశాల దంతెల బోర నకు ఎర్ర బోరు మరియు సీతారాంపురం గ్రామం నుండి వచ్చే విద్యార్థులకు తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలను మరియు పెన్సిల్లు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కోరిన సందర్భంగా గ్రామ సర్పంచ్ అందించిన తెలుగు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలను 40 మంది పిల్లలకు గ్రామ సర్పంచ్ కొండ ప్రసాద్ గారు తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలను అందించడం జరిగింది. ఈ పుస్తకాలను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దంతెల బోర గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే విద్యా వైద్య సౌకర్యాలు బాగుండాలని ఈ క్రమంలో పాఠశాల హెచ్ ఎం వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా తన వంతు గా తెలుగు మరియు ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలను అందించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ద్వారా కొనుగోలు చేసిన రీఛార్జింగ్



ఆడియో సిస్టం ను గ్రామ సర్పంచ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, యాదగిరి, రామేశ్వరి, ఈరు, భీము, మంగీలాల్, గ్రామస్తులు నాగిరెడ్డి, సత్యనారాయణ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మండలం లోని నెమలి గ్రామంలో వేంచేసివున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్:ఫిబ్రవరి.20**
గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవంలుది.28/02/2026 నుండి 05/03/2026 వరకు జరుగును ఈ సందర్భంగా. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవముల గోడ పత్రిక, బుక్లెట్,కరపత్రములు ఆవిష్కరించిన గుడి అధికారులు,పండితులు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు టి.గోపాల చార్యులు,దేవాలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహనాధికారి ఎన్.సంధ్య,దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు కొండపల్లి. కొండలరావు,గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి.కొండలరావు, వనమా చిన్న అనంతరామయ్య,మంద. పెద్ద జమలయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికత ఒక వరం సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు.

**- అజ్మీర సీతారాం నాయక్ మాజీ ఎంపీ**
భారతీయ సంస్కృతిలో ఆధ్యాత్మికతను, గురువులను ఒక వరంగా భావిస్తారు. వివిధ మతాలు, కులాలు, జాతులు తమదైన కోణంలో ఆధ్యాత్మిక సంపదను అభివృద్ధి చేసు కున్నాయి. అన్ని నదులు సాగరంలో కలిసినట్టే, అన్ని ప్రార్థనలు చివరకు ఒకే దైవాన్ని చేరుతాయి. గురువు మనకు జ్ఞాన మార్గాన్ని చూపి దైవాన్ని చేరే నిచ్చెన లాంటివాడు. అందుకే కబీర్దాస్ తన వచనాలలో “దైవం గురువు ఇద్దరూ ప్రత్యక్షమైనా, మొదట గురువునే నమస్కరిస్తాను” అని పేర్కొన్నారు.
సాధు--సంతులు వారు పొందిన జ్ఞానాన్ని తమదైన శైలిలో సమాజానికి, తమకు జన్మనిచ్చిన జాతికి పంచుతారు. అనేకమంది బంజారా ఆధ్యాత్మిక గురువులు బంజారా సమాజాన్ని సన్మార్గంలో నడిపి జాతికి ఆధ్యాత్మిక దిక్సూచి లా నిలిచారు. అయినప్పటికీ జాతీయ స్థాయిలో సరైన గుర్తింపు లేకపోవడం వల్ల బంజారా సమాజం దేశవ్యాప్తంగా అనేక సమస్యలను ఎదుర్కొంటోంది.15-02-2026 న బంజారా జాతిని సన్మార్గంలో నడిపించు టకు అవతరించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జయంతిని ప్రతి తండా, ప్రతి పట్టణంలో అతి వైభవంగా నిర్వహించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల



దృష్టిని ఆకర్షించాలని నేను సూచిస్తున్నాను.బంజారా జాతి బిడ్డగా, ఆచార్యునిగా, మాజీ లోకసభ సభ్యునిగా, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని మన లోకసభ సభ్యులతో సంబంధిత మంత్రులను కలిసి నివేదిక సమర్పించాము.
ఈ భోగ్ భండారో దైవభక్తి పుణ్య కార్యక్రమంలో ప్రతి బంజారా సోదర--సోదరీమణులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆశీస్సులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను.
మన జాతి ఐక్యతే మన బలం. మన సంస్కృతి, మన భాష, మన ఆధ్యాత్మిక వారసత్వం మన గర్వకారణం. తండా నుండి దేశ రాజధాని వరకు మన స్వరం మార్మోగాలి. యువత ముందుకు వచ్చి జాతి గౌరవాన్ని కాపాడాలి. సమైక్యంగా, సంఘటితంగా ముందుకు సాగితే బంజారా జాతికి తగిన గౌరవం, గుర్తింపు తప్పక లభిస్తుంది. “ఐక్యతే శక్తి” అనే మహావాక్యంతో మనమంతా కలసి జాతి అభ్యున్న తికి కట్టుబడుదాం.
జై సేవాలాల్ మహారాజ్!జై బంజారా జాతి! మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్....

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నగ్సన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.





**సంగారెడ్డి, ఫిబ్రవరి 19, మన మహతి న్యూస్ :**ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్ గారు పాల్గొని, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ గారిని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాలు మరియు సిద్ధాంతాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామ ప్రజలందరికీ ఛత్రపతి శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, వీరేశం, నగేష్, తోగర్‌పల్లి రాజు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలకు దూరంగా ఉండాల్సిందే..!

జంక్‌ఫుడ్, అల్ట్రాప్రాసెస్డ్ ఫుడ్స్ తినడానికి చాలా సౌకర్యంగా, రుచిగా ఉంటాయి. వీటిని చాలా మంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ మధ్య కాలంలో వీటిని తినే వారి సంఖ్య ఎక్కువయ్యింది అని కూడా చెప్పవచ్చు. అయితే ఈ ఆహారాలు ఆరోగ్యంపై నిశ్శబ్దంగా ప్రభావాన్ని చూపిస్తాయని మీకు తెలుసా. ఈ ఆహారాల్లో చక్కెరలు, ఉప్పు, ప్రిజర్వేటివ్స్, అనారోగ్య కొవ్వులు అనేకం ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలక్రమేణా శరీర ఆరోగ్యం మొత్తం దెబ్బతింటుంది. కనుక ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలనుకునే వారు వీటికి దూరంగా ఉండడం మంచిది. ముఖ్యంగా నాలుగు ఆహారాలకు దూరంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

**ప్రాసెస్ చేయబడిన ఆహారాలు..**
చక్కటి జీవనశైలిని పాటించాలనుకునే వారు, చక్కటి ఆహారాన్ని తీసుకోవాలి అనుకునే వారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. సాసేజ్ లు, సలామీలు, హాట్ డాగ్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వీటిలో ప్రేగులకు హానిని కలిగించే ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉంటాయి. అలాగే ఎనర్జీ డ్రింక్స్ ను, శీతల పానీయాలను, చక్కెర ఎక్కువగా



ఉండే పండ్ల రసాలను తీసుకోకూడదు. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నమ్కీన్లు, చిప్స్, భుజియా సేవ్ వంటి అధిక ఉప్పు కలిగిన స్నాక్స్ ను తీసుకోకూడదు. వీటిని శుద్ధి చేసిన నూనెలతో తయారు చేస్తారు. అలాగే వీటిలో ఉప్పు కూడా అధికంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది.

**కుక్కీస్, స్వీట్లు..**
అలాగే కుక్కీస్, స్వీట్ బాక్స్, గమ్మీలు వంటి చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తీసుకోకూడదు. వీటిలో కృత్రిమ రంగులతో పాటు ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి నిశ్శబ్దంగా హానిని కలిగిస్తాయి. ఇటువంటి ఆహారాలు నెమ్మదిగా మన శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కనుక వీటిని తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. ఇటువంటి ఆహారాలు మన శరీరానికి హానిని కలిగిస్తాయి. కానీ వీటిని తినాలనే బలమైన కోరిక కూడా కలుగుతూ ఉంటుంది. అలాంటప్పుడు ఇంట్లోనే తయారు చేసిన ఏవైనా చిరుతిళ్లను కొద్దిగా తినవచ్చు. లేదా గింజలు, పండ్లు వంటి ఆహారాలను తీసుకోవచ్చు. దీంతో జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఇలా పాటిస్తే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com